


# కెరటం న్యూస్
(సామాన్యుడి ఆయుధం)




Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 05 సంచిక : 24 | సోమవారం 23 ఫిబ్రవరి 2026 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695

## రచయిత బొగ్గుల శ్రీనివాస్ కేసులో ట్విస్ట్..
### సుపారీ హత్యేనని తేల్చిన పోలీసులు


2 లో

## సమ్మర్ వేళ గుడ్ న్యూస్..
### ఇకనుంచి సత్వర విద్యుత్ సేవలు


2 లో

## రౌడీయిజం చేస్తే ఉపేక్షించేది లేదు
### బండి సంజయ్ మాస్ వార్నింగ్


2 లో

### కాకరకాయ కూర వండినందుకు
## తల్లిని చంపిన కొడుకు



2 లో

## ఏడాది పాటు దారుణం
## ఐదుగురు నిందితుల అరెస్ట్


2 లో

## ఢిల్లీ పోలీసుల బిగ్ ఆపరేషన్..
### ఆరుగురు ఉగ్రవాద అనుమానితులు అరెస్ట్


2 లో

## కేసీఆర్ కంటే.. రేవంత్ రెడ్డే వెరీ డేంజరస్



2 లో

# ముగిసిన మావోయిస్టు సాయుధ పోరాట అధ్యాయం
# అగ్రనేతలు దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి సరెండర్!

**న్యూస్ డెస్క్, 22 ఫిబ్రవరి (కెరటం న్యూస్):** నాలుగు దశాబ్దాలకు పైగా దేశాన్ని ఉడికించిన మావోయిస్టు సాయుధ పోరాటం చరమాంకానికి చేరుకుంది. తెలంగాణ పోలీసుల సంచలన 'ఆపరేషన్ కగార్' లో భాగంగా మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి, అగ్రనేత దేవ్‌జీ అలియాస్ తిప్పిరి తిరుపతితో పాటు పొలిట్ బ్యూరో మెంబర్ మల్లా రాజిరెడ్డి పోలీసుల ఎదుట లొంగిపోయారు. అయితే, అగ్రనేతల సరెండర్ల విషయాన్ని అందరికంటే ముందే 'దిశ' వెలుగులోకి తీసుకురావడం పట్ల పాఠకుల నుంచి ప్రశంసలు అందుతున్నాయి.

ఎస్ఐబి ఎదుట ఆ ఇద్దరు సరెండర్!

గత కొంతకాలంగా అజ్ఞాతంలో ఉంటూ ఉద్యమాన్ని నడిపిస్తున్న దేవ్‌జీ, తెలంగాణ స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబి) అధికారుల ఎదుట లొంగిపోయినట్లుగా తెలుస్తోంది. ఆయనతో పాటు మల్లా రాజిరెడ్డి ఆసిఫాబాద్ అడవుల్లో పోలీసులకు చిక్కారు. వీరిద్దరితో పాటు మరో 16 మంది కీలక మావోయిస్టులు సరెండర్ అయినట్లుగా సమాచారం. దీనిపై మరో రెండు రోజుల్లో పోలీసులు అధికారిక ప్రకటన చేస్తూ వారిని మీడియా ముందుకు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. జగిత్యాల జిల్లాకు చెందిన తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్


2 లో

తర్వాత మావోయిస్టు పార్టీ పగ్గాలు చేపట్టారు. కేంద్ర కమిటీ సెక్రటరీగా ఉంటూ దేశవ్యాప్తంగా పార్టీ వ్యూహాలను ఆయనే రచించేవారు. అటువంటి అగ్రనేత లొంగిపోవడం పార్టీ ఉనికిని దాదాపుగా తుడిచిపెట్టినట్టేనని విశ్లేషకులు భావిస్తున్నారు.

## గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం భూసేకరణ
### బాధితులకు కాంగ్రెస్ ఎమ్మెల్సీ భరోసా

- మూసీ ప్రాజెక్టుపై హరీశ్ రావు విమర్శలు
- హుస్సేన్ సాగర్ నీటి ఆరోపణలు
- బాధితులకు సంతృప్తికర పరిహారం హామీ
- రాజకీయ లబ్ధి కోసం నిరసనలు
- మల్లన్న సాగర్ బాధితుల మృతులు
- ప్రతి పక్షాల వలనలో చిక్కరాదు హామీ


2 లో




# "దేశ వేదికపై నగ్న రాజకీయాలు"
## యూత్ కాంగ్రెస్ నిరసనలపై మోదీ ఆగ్రహం

- ➩"అంతర్జాతీయ వేదికను మురికి రాజకీయాలకు వాడుకున్నారు"
- ➩మీరట్ మెట్రో ప్రారంభోత్సవం అనంతరం మోదీ స్పందన
- ➩ట్రేడ్ డీల్ అంశంపై కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు
- ➩నిరసనలో పాల్గొన్న నేతల అరెస్టు
- ➩ఇండియా కూటమి పార్టీల నుంచీ కూడా విమర్శలు
- ➩దేశ ప్రతిష్ఠ దెబ్బతిన్నదంటూ రాజకీయ దుమారం

మిగతా 2 లో

**న్యూస్ డెస్క్, 22 ఫిబ్రవరి (కెరటం న్యూస్)**

న్యూఢిల్లీలో జరిగిన ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లోని యువజన కాంగ్రెస్ నాయకులు దూసుకొచ్చి.. అర్ధనగ్నంగా చేపట్టిన నిరసనలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో స్పందించారు. యూత్ కాంగ్రెస్ నిరనసలను ఖండించి మోదీ.. కాంగ్రెస్ మురికి రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. దేశంలోనే అతి పురాతన పార్టీ కాంగ్రెస్ సైద్ధాంతికంగా దిగజారిపోయిందని ఈ ఘటన స్పష్టం చేస్తోందని మోదీ దుయ్యబట్టారు. మీరట్ మెట్రో హైస్పీడ్ రైలు కారిడార్ ప్రారంభం అనంతరం ప్రదాని మోదీ మాట్లాడుతూ..

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అరెస్ట్

- కామారెడ్డి వెళ్ళే ప్రయత్నం
- కార్యకర్తల సమూహం
- పోలీసుల అదుపు
- బీజేపీ vs కాంగ్రెస్ వాతావరణం
- నేతల సవాళ్లు



2 లో

## గోద్రా ఘటన తర్వాత మోదీని విమర్శించా
### బీహార్ గవర్నర్ సెన్సేషనల్ కామెంట్స్

- గుజరాత్ అనుభవం
- తప్పుగా అర్థం చేసుకున్న నాయకుడు
- దృఢ సంకల్ప నాయకుడు
- ట్రిపుల్ తలాక్ చట్టం
- భవిష్యత్ గుర్తింపు


2 లో

# పార్టీలో నేనూ వ్యతిరేక ఎదుర్కొన్న..
## డీసీసీ శిక్షణ శిబిరంలో రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు


2 లో

**న్యూస్ డెస్క్, 22 ఫిబ్రవరి (కెరటం న్యూస్):** కాంగ్రెస్ పార్టీలో అందరి పని తీరు మీద నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని, మెరిట్ ఉన్నవారికి పార్టీలో కచ్చితంగా న్యాయం జరుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. డీసీసీ పదవి ఎంతో విలువైనదని వచ్చిన అవకాశం దుర్వినయోగం చేసుకోవద్దని సూచించారు. ఆదివారం వికారాబాద్‌లో జరుగుతున్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల శిక్షణా తరగతులలో మాట్లాడిన రేవంత్ రెడ్డి.. వారసత్వంగా అవకాశాలు ఎవరికీ రావని మనం చేసిన కష్టం, శ్రమ ఎప్పటికీ వృథాగా పోదన్నారు. శిక్షణను శిక్షగా భావించవద్దన్నారు. డీసీసీలుగా పార్టీ మమ్మల్నీ ఎన్నుకున్నది కాబట్టి ఈ జిల్లాపై మాదే ఆధిపత్యం మేమే అధిపతులం అని ఎవరైనా భావిస్తే అది మీరు చేసే మొదటి తప్పిదం అవుతుందన్నారు. డీసీసీ పోస్టు అనేది అధికారం కాదని ఇది కుటుంబ పెద్ద లాంటి బాధ్యత అన్నారు. పార్టీలోనే భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసే వారు ఉంటారన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీలో కొత్తేం కాదని మహాత్మాగాంధీ నాటి నుండి కొనసాగుతోందని దీన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అంతే తప్ప మనల్నీ వ్యతిరేకిస్తున్నారు కాబట్టి అలాంటి వారిన పార్టీ నుంచి బయటకు తరిమేయాలని చూస్తే మీరు పార్టీకి కీడు చేసినవారవుతారన్నారు.

# ట్రంప్ సుంకాలు రద్దు చేస్తూ 'సుప్రీం' తీర్పు..
# మళ్లీ వారికే లాభం జరుగనుందా?

**న్యూస్ డెస్క్, 22 ఫిబ్రవరి (కెరటం న్యూస్):** అమెరికా సుప్రీంకోర్టు వెలువరించిన చరిత్రాత్మక తీర్పు డొనాల్డ్ ట్రంప్ ఆర్థిక అజెండాను ఒక్కసారిగా తలకిందులు చేసింది. అత్యవసర అధికారాలను (ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకనామిక్ పవర్స్ యాక్ట్) అడ్డం పెట్టుకుని విదేశీ వస్తువులపై విధించిన భారీ సుంకాలు రాజ్యాంగ విరుద్ధమని కోర్టు తేల్చిచెప్పింది. ఈ ఏడాది ఫిబ్రవరి వరకు అమెరికా ప్రభుత్వం వసూలు చేసిన సుమారు 130 బిలియన్ డాలర్ల నుంచి 175 బిలియన్ల డాలర్ల వరకు (రూ.11.84 లక్షల కోట్ల నుంచి రూ.15.94 లక్షల కోట్లు) పన్ను వసూళ్లను ఈ తీర్పుతో వెనక్కి ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే, ఈ భారీ రీఫండ్ ప్రక్రియలో అసలు బాధితుడైన 'వినియోగదారుడు' పూర్తిగా విస్మరించబడటం ఇప్పుడు పెద్ద చర్చకు దారితీస్తున్నది. గత ఏడాది కాలంగా ఆకాశాన్ని


2 లో

తాకిన నిత్యావసర ధరలతో అల్లాడిపోయిన సామాన్య అమెరికన్లకు ఈ తీర్పు న్యాయం చేస్తుందా అంటే, ప్రస్తుతానికి సమాధానం 'ప్రశ్నార్థకమే' అనిపిస్తున్నది.

ఆ డబ్బంతా కంపెనీలకే..

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ప్రభుత్వం ఈ సుంకాలను 'ఇంపోర్టర్స్ ఆఫ్ రికార్డ్' (దిగుమతి చేసుకున్న కంపెనీల)కు తిరిగి చెల్లించాలి.

## ముగిసిన మావోయిస్టు సాయుధ పోరాట అధ్యాయం..
# అగ్రనేతలు దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి సరెండర్!

మొదటి పేజీ తరువాయి

ఆపరేషన్ కగార్.. గడువులోపే టార్గెట్ కంప్లీట్: దేశ వ్యాప్తంగా మావోయిస్టుల నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం మార్చి 31 వరకు గడువు విధించింది. ఆపరేషన్ కగార్‌లో భాగంగా ఇప్పటికే వందలాది మంది మావోయిస్టులు మృతి చెందారు. హిడ్మా వంటి భీకర నేతలు ఎన్‌కౌంటర్లలో మరణించగా.. మల్లోజు వేణుగోపాల్, ఆశన్న వంటి వారు ఇప్పటికే లొంగిపోయారు. ఇక మరో అగ్రనేత గణపతి అనారోగ్యంతో విదేశాల్లో తలదాచుకోగా, ప్రస్తుతం గ్రేహౌండ్స్ దళాలు కేవలం బడే చొక్కారావు అలియాస్ దామోదర్ కోసం వేట కొనసాగిస్తున్నాయి. దాదాపు నాలుగు దశాబ్దాల పాటు సాగిన తుపాకీ పోరాటం, వరుస ఎన్‌కౌంటర్లు, కీలక నేతల లొంగుబాట్లు, అనారోగ్య సమస్యలతో మావోయిస్టు పార్టీ తన ప్రభావాన్ని పూర్తిగా కోల్పోయింది. తాజాగా దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి వంటి వారు జనజీవన స్రవంతిలోకి రావడంతో సుదీర్ఘ పోరాట చరిత్రకు ఎండ్ కార్డు పడినట్లైంది.

## సమ్మర్ వేళ గుడ్ న్యూస్.. ఇకనుంచి సత్వర విద్యుత్ సేవలు

**న్యూస్ డెస్క్, 22 ఫిబ్రవరి (కెరటం న్యూస్):** దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్పిడీసీఎల్) తన వినియోగదారులకు మరింత సమర్థవంతమైన, సులభమైన సేవలు అందించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తోంది. ఈ దిశగా వినియోగదారులు విద్యుత్ సేవలను నేరుగా తమ మొబైల్ ఫోన్ ద్వారానే పొందేలా వాట్సాప్ చాట్‌బాట్ సేవలను ప్రారంభించినట్లు సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు తమ వాట్సాప్‌లో 8712441912 నంబర్‌ను సేవ్ చేసుకుని హాయ్ అని మెసేజ్ పంపడం ద్వారా ఫిర్యాదుల నమోదు, బిల్లింగ్ వివరాలు, విద్యుత్ సరఫరా స్థితి సమాచారం వంటి వివిధ సేవలను సులభంగా పొందవచ్చు. ఈ సేవ ద్వారా వినియోగదారులు ఎప్పుడైనా, ఎక్కడైనా విద్యుత్‌కు సంబంధించిన సమాచారాన్ని వేగంగా పొందగలుగుతారు. ప్రతి వినియోగదారుడు ఈ నంబర్‌ను తమ మొబైల్ ఫోన్‌లో సేవ్ చేసుకోవడం ద్వారా విద్యుత్ సేవలను మరింత సులభంగా, సురక్షితంగా వినియోగించుకోవచ్చని సంస్థ పేర్కొంది.

# గోద్రా ఘటన తర్వాత మోదీని విమర్శించా బీహార్ గవర్నర్ సెన్సేషనల్ కామెంట్స్

**న్యూస్ డెస్క్, 22 ఫిబ్రవరి (కెరటం న్యూస్):** 2002 గోద్రా దుర్ఘటన తర్వాత అప్పటి గుజరాత్ సీఎం నరేంద్ర మోదీని తీవ్రంగా విమర్శించిన వారిలో తాను ఒకడినని బీహార్ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీనియర్ జర్నలిస్ట్ అలోక్ మెహతా రాసిన 'రివల్యూషనరీ రాజ్: నరేంద్ర మోదీస్ 25 ఇయర్స్' పుస్తకావిష్కరణ సభకు గవర్నర్ ఖాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గోద్రా ఘటనపై తాను తొందరపడి విమర్శలు చేశానని, అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితులను గమనించిన తర్వాత మోదీపై తన అభిప్రాయం పూర్తిగా మారిపోయిందని అన్నారు. నాలుగు నెలల పాటు గుజరాత్‌లో గడిపి వివిధ వర్గాల ప్రజలతో మాట్లాడినప్పుడు వాస్తవాలు అర్థమయ్యాయని ఆయన చెప్పుకొచ్చారు..

'ట్రిపుల్ తలాక్' అద్భుత సంస్కరణ..

నాడు నరేంద్ర మోదీని చాలా అన్యాయంగా తప్పుగా చిత్రీకరించారని, ఆయన అత్యంత తప్పుగా అర్థం చేసుకోబడిన వ్యక్తి అని ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ కామెంట్ చేశారు. మోదీ ఓ దృఢ సంకల్పం కలిగిన వ్యక్తి అని, ఆయన ఎప్పుడూ విశ్రాంతి తీసుకోకుండా తన లక్ష్యాల వైపు శ్రమిస్తారని కొనియాడారు. 2019లో 'ట్రిపుల్ తలాక్'ను నేరంగా పరిగణిస్తూ మోదీ ప్రభుత్వం తెచ్చిన చట్టాన్ని ఆయన అద్భుతమైన సంస్కరణగా అభివర్ణించారు. 50 ఏళ్ల తర్వాత దేశ ప్రజలు ఆయన చేసిన ఈ గొప్ప పనిని తప్పకుండా గుర్తిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అరెస్ట్

**న్యూస్ డెస్క్, 22 ఫిబ్రవరి (కెరటం న్యూస్):** బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు రావును పోలీసులు అరెస్ట్ చేశారు. కామారెడ్డి వెళ్లేందుకు బయలుదేరిన ఆయనను పర్మిషన్ లేదని పోలీసులు అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో తార్నాకలోని ఆయన ఇంటివద్దకు భారీగా కార్యకర్తలు చేరుకోగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కామారెడ్డి వెళ్లి తీరుతానని రాంచందర్ రావు స్పష్టం చేశారు. ఈ క్రమంలో రాంచందర్ రావు, పలువురు బీజేపీ కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు బీజేపీ ముఖ్యనాయకుల ఇళ్ల వద్ద పోలీసులు మోహరించారు.

ఎవరూ కామారెడ్డి వెళ్లకుండా అడ్డుకుంటున్నారు. ఇదిలా ఉంటే కామారెడ్డిలో బీజేపీ వర్సెస్ కాంగ్రెస్ అన్నట్టుగా వాతావరణం కనిపిస్తోంది. నేతలు సవాళ్లు, ప్రతిసవాళ్లు విసురుకుంటున్నారు. ఈ క్రమంలో బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి , కాంగ్రెస్ నేత షబ్బీర్ అలీకి బహిరంగ సవాల్ చేశారు. కలెక్టరేట్ వద్ద అన్ని విషయాలు తేల్చుకుందామని అన్నారు. ఈ ఉద్రిక్తత నేపథ్యంలోనే రాంచందర్ రావు కామారెడ్డికి వెళ్లేందుకు ప్రయత్నించగా ఉదయం నుండి ఆయన ఇంటివద్ద పోలీసులు మోహరించి అరెస్ట్ చేశారు.

# కాకరకాయ కూర వండినందుకు తల్లిని చంపిన కొడుకు

**న్యూస్ డెస్క్, 22 ఫిబ్రవరి (కెరటం న్యూస్):** మహారాష్ట్రలో దారుణం చోటు చేసుకుంది. తనకు నచ్చని కూర వండినందుకు ఓ క్రూరుడు కన్నతల్లినే హతమార్చాడు. ఈ ఘటన చంద్రపూర్ జిల్లా, దోంగర్గావ్ గ్రామంలో చోటు చేసుకుంది. పెట్కులే అనే వ్యక్తి మద్యానికి బానిసవ్వడంతో భార్య అతని విడిచిపెట్టడంతో తల్లి వద్ద ఉంటున్నాడు. ఈ క్రమంలో ఫుల్లుగా తాగి ఇంటికి వచ్చిన జగదీష్ ఇంట్లో కాకరకాయ కూర వండటం చూసి తల్లితో గొడవపడ్డాడు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య గొడవ పెరగటంతో సహనం కోల్పోయి తల్లిపై విచక్షణారహితంగా దాడి చేశాడు. తీవ్రగాయాలపాలైన తల్లి అక్కడిక్కడే మరణించింది. అనంతరం ..నేను నా తల్లిని చంపేశాను అంటూ గట్టిగా కేకలు వేస్తూ వీధిలో తిరిగాడు. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

## ఆరుగురు ఉగ్రవాద అనుమానితులు అరెస్ట్



**న్యూస్ డెస్క్, 22 ఫిబ్రవరి (కెరటం న్యూస్):** దేశ రాజధానిలో ఉగ్ర కుట్రకు ప్లాన్ చేస్తున్న ఆరుగురు వ్యక్తులను ఢిల్లీ పోలీసులు ఆదివారం తమిళనాడు లో అరెస్ట్ చేశారు. నిందితులు తమ అసలు గుర్తింపును దాచిపెట్టి, నకిలీ ఆధార్ కార్డులతో గార్మెంట్ పరిశ్రమలో పనిచేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అరెస్టయిన వారిలో మిజానుర్ రెహమాన్, మహమ్మద్ షాబత్, ఉమర్, మహమ్మద్ లిటన్, మహమ్మద్ షాహిద్, మహమ్మద్ ఉజ్జల్‌గా గుర్తించారు. ముగ్గురు నిందితులు పల్లడంలో, ఇద్దరు ఉతుకుళిలో, మరో నిందితుడు తిరుమురుగన్‌పూండి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు.

అయితే, నిందితులంతా పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాద సంస్థలకు మద్దతుగా సోషల్ మీడియాలో పోస్ట్‌లు పెడుతున్నట్లుగా ప్రాథమికంగా తేలింది. ఉగ్రవాదులకు సహకరిస్తూ, దేశంలోని పలు ప్రధాన నగరాల్లో వీరు రెక్కీ నిర్వహించినట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఇటీవల ఢిల్లీలో 'ఫ్రీ కాశ్మీర్' పేరిట పోస్టర్లు వేయడంలో వీరి ప్రమేయం ఉన్నట్లుగా పోలీసులు నిర్ధారించారు. ఈ భారీ ఆపరేషన్‌లో భాగంగా నిందితుల నుంచి 8 మొబైల్ ఫోన్లు, 16 సిమ్ కార్డులు, నకిలీ ఆధార్ కార్డులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం నిందితులందరినీ రైలులో ఢిల్లీకి తరలిస్తున్నారు. ఈ టెర్రర్ నెట్‌వర్క్‌లో ఇంకా ఎవరెవరు ఉన్నారనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది.

## "దేశ వేదికపై నగ్న రాజకీయాలు"
# యూత్ కాంగ్రెస్ నిరసనలపై మోదీ ఆగ్రహం

మొదటి పేజీ తరువాయి

"అభివృద్ధి చెందిన దేశంగా భారత్ మారాలని ప్రజలు కష్టపడుతుంటే.. ప్రగతిని కొన్ని పార్టీలు ఓర్వలేకపోతున్నాయి. ప్రపంచంలోనే భారీ ఏఐ సదస్సును నిర్వహించడం దేశంలో ప్రతి ఒక్కరికీ గర్వకారణం. కానీ ఈ అంతర్జాతీయ వేదికను తన నీచ, నగ్న రాజకీయాలకు కాంగ్రెస్ వాడుకుంది" అని మోదీ ధ్వజమెత్తారు.

"విదేశీ అతిథుల ఎదుట కాంగ్రెస్ నాయకులు నగ్నంగా నిలబడి నిరసన తెలిపారు. అసలు మీ నిజస్వరూపం గురించి దేశ ప్రజలందరికీ తెలుసు.., మళ్లీ కొత్తగా మీరు బట్టలు విప్పుకోవాల్సిన అవసరం ఏముంది? " అని ప్రధాని ధ్వజమెత్తారు. దేశం పరువు తీయడమే కాంగ్రెస్ పనిగా పెట్టుకుందని మోదీ ఆరోపించారు. తనకు వ్యతిరేకంగా తన సమాధిని తవ్వాలని చూస్తున్నారని, తన కన్నతల్లిని దూషిస్తున్నారని మండిపడ్డారు. కానీ, దేశ ప్రతిష్ఠకు సంబంధించిన వేదిక వద్ద ఇలా ప్రవర్తించడం హద్దులు మీరడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.

దేశం పరువు తీసిన వాళ్లను మందలించాల్సింది పోయి.. నిరసనకారులను కాంగ్రెస్ నాయకులు ప్రశంసించడం దురదృష్టకరమని మోదీ పేర్కొన్నారు. అయితే, ఈ ఘటనను విమర్శించిన ఇండియా కూటమిలోని పార్టీలకు మోదీ ధన్యవాదాలు తెలిపారు.

ఇక, ఏఐ సమ్మిట్‌లోకి జరిగే భారత మండపం వద్దకు ప్రధాని మోదీ, డొనాల్డ్ ట్రంప్ ఫోటోలు ఉన్న టీ-షర్టులను ధరించి వచ్చిన యూత్ కాంగ్రెస్ నాయకులు.. కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ముఖ్యంగా భారత్, అమెరికా ట్రేడ్ డీల్‌ను వ్యతిరేకిస్తూ.. ట్రంప్‌కి మోదీ భయపడ్డారని ఆరోపించారు. అడ్డుకోడానికి అక్కడ భద్రతా సిబ్బంది ప్రయత్నించగా.. వారితో కాంగ్రెస్ యువజన నాయకులు వాగ్వాదానికి దిగారు. ఈ ఘటనలో యూత్ కాంగ్రెస్ నేషనల్ సెక్రెటరీ కృష్ణ హరి, బిహార్ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కుందన్ యాదవ్, యూపీ ఉపాధ్యక్షుడు అజయ్ కుమార్, జాతీయ సమన్వకర్త నరసింహ యాదవ్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. కాగా, ఇండియా కూటమిలోని సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ తీవ్రంగా తప్పుబట్టిన విషయం తెలిసిందే. ఇది సరైన చర్య కాదని , దేశానికే అవమానమని ఆయన అన్నారు.

# రచయిత బొగ్గుల శ్రీనివాస్ కేసులో ట్విస్ట్.. సుపారీ హత్యేనని తేల్చిన పోలీసులు

**న్యూస్ డెస్క్, 22 ఫిబ్రవరి (కెరటం న్యూస్):** ప్రముఖ రచయిత బొగ్గుల శ్రీనివాస్ మృతి కేసులో ఊహించని ట్విస్ట్ చోటుచేసుకుంది. అతడిది సాధారణ మరణం కాదని, పక్కాగా ప్లాన్ చేసిన సుపారీ హత్య అని ఖమ్మం పోలీసులు నిర్ధారించారు. బొగ్గుల శ్రీనివాస్ హత్యకు ప్రధాన కారణం ఆర్థిక లావాదేవీలేనని స్పష్టం చేశారు. నిందితులు శ్రీనివాస్‌ను హతమార్చిన తర్వాత, ఆ మృతదేహాన్ని పాలేరు రిజర్వాయర్‌లో పడేశారని పేర్కొన్నారు. అయితే ఈ మొత్తం తతంగాన్ని ఓ కారు ప్రమాదంగా చిత్రీకరించి పోలీసులను, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు నిందితులు విఫలయత్నం చేసినట్లుగా దర్యాప్తులో తేలింది.

నలుగురు నిందితులు అరెస్ట్..

ఈ హత్యకు సంబంధించి ప్రధాన నిందితుడు వేణుమాధవ రెడ్డితో సహా నలుగురిని కూసుమంచి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితులను విచారించగా హత్యకు సంబంధించిన పూర్తి వివరాలు వెలుగులోకి వచ్చాయి. ఇక బొగ్గుల శ్రీనివాస్ గతంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై ఒక పుస్తకాన్ని రచించిన విషయం తెలిసిందే. అయితే, ఆయన హత్యకు ఈ పుస్తకానికి ఎలాంటి సంబంధం లేదని ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి స్పష్టం చేశారు. కేవలం ఆర్థిక పరమైన గొడవలే శ్రీనివాస్ హత్యకు దారితీశాయని ఆయన క్లారిటీ ఇచ్చారు.

# ట్రంప్ సుంకాలు రద్దు చేస్తూ 'సుప్రీం' తీర్పు.. మళ్లీ వారికే లాభం జరుగనుందా?

మొదటి పేజీ తరువాయి

ఇక్కడే అసలు చిక్కు వచ్చి పడింది. గత ఏడాది కాలంలో వస్తువుల ధరలు పెరిగినప్పుడు, ఆ భారాన్ని కంపెనీలు తమ లాభాల నుండి భరించలేదు.. బదులుగా 'టారిఫ్ పాస్-త్రూ' పద్ధతిలో నేరుగా వినియోగదారుడి నెత్తిన వేశాయి. ఉదాహరణకు, 10 డాలర్లు ఉండే బియ్యం సంచి ధర 18 డాలర్లకు చేరినప్పుడు, ఆ అదనపు 8 డాలర్లు సామాన్యుడి జేబు నుండే వెళ్లాయి. ఇప్పుడు ప్రభుత్వం ఆ సుంకాలను కంపెనీలకు రీఫండ్ ఇస్తే, అది ఆయా సంస్థలకు అదనపు లాభంగా మారుతుందే తప్ప, ఆ డబ్బు తిరిగి వినియోగదారుడికి అందే మార్గం లేదు. ఇప్పటికే ప్రజల నుండి అధిక ధరల రూపంలో లాభాలు గడించిన కార్పొరేట్ సంస్థలకు, ఇప్పుడు ప్రభుత్వం నుండి కూడా వేల కోట్లు అందడం 'అయాచితంగా వస్తున్న సొమ్ము' అని ఆర్థిక నిపుణులు విమర్శిస్తున్నారు.

ధరల తగ్గుదల ఒక్కటే ఏకైక ఊరట: ఈ తీర్పు వల్ల వినియోగదారులకు కలిగే ఏకైక ప్రయోజనం భవిష్యత్తులో ధరలు తగ్గే అవకాశం ఉండటం. సుంకాలు రద్దయిన నేపథ్యంలో, రాబోయే రోజుల్లో నిత్యావసరాల ధరలు 15% నుండి 20% వరకు తగ్గే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. సగటున ఒక అమెరికన్ కుటుంబానికి ఏటా 1,300 డాలర్ల నుండి 1,700 డాలర్ల వరకు అదనపు భారం పడుతుండగా, ఇకపై ఆ ఖర్చు సగానికి తగ్గే వీలుంది. అయితే, గతంలో తాము చెల్లించిన అదనపు మొత్తానికి పరిహారం కావాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం రీఫండ్ ఇచ్చే సమయంలో ఆ మొత్తాన్ని కంపెనీలకే పరిమితం చేయకుండా, ప్రజలకు 'కన్స్యూమర్ రిబేట్స్' లేదా 'ట్యాక్స్ క్రెడిట్స్' రూపంలో పంపిణీ చేసేలా కొత్త చట్టం తీసుకురావాలని పౌర సమాజం కోరుతున్నది. అప్పుడే సుప్రీంకోర్టు తీర్పుకు పూర్తిస్థాయి సార్థకత చేకూరుతుంది.

# గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం భూసేకరణ బాధితులకు కాంగ్రెస్ ఎమ్మెల్సీ భరోసా

**న్యూస్ డెస్క్, 22 ఫిబ్రవరి (కెరటం న్యూస్):** గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం భూ సేకరణ జరుపుతోందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అన్నారు. ఆదివారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. హరీశ్ రావు, బీఆర్ఎస్ పార్టీ మూసీ ప్రాజెక్టు పైన విషం చిమ్ముతున్నారని ఆరోపించారు. మూసీ ప్రక్షాళన చేయడం వాళ్లకు ఇష్టం లేదని మండిపడ్డారు. మూసీ బాగైతే హైదరాబాద్ ప్రజలు ఎప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి ని గుర్తు పెట్టుకుంటారని బీఆర్ఎస్ భయం అని విమర్శించారు. గతంలో హుస్సేన్ సాగర్ నీళ్లను కొబ్బరి నీళ్లు చేస్తానని కేసీఆర్ బడాయి కబుర్లు చెప్పారని గుర్తుకు చేశారు.

మల్లన్న సాగర్ బాధితులు చనిపోయారు..

మూసీ కోసం వేల కోట్లు ఖర్చు పెడుతున్నామని కేటీఆర్ మాటలు చెప్పి నగర ప్రజలను మోసం చేశారని, మూసీ పేరుతో కోట్ల రూపాయలు మేశారని ఆరోపించారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం భూ సేకరణ జరుపుతోందని, బాధితుల డిమాండ్ లను ప్రభుత్వం వింటుందని స్పష్టం చేశారు. వాళ్లు సంతృప్తి చెందేలా పరిహారం ఇస్తామని భరోసా ఇచ్చారు. వాళ్లని రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని హరీశ్ రావు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అపార్ట్‌మెంట్‌కు నోటీసులు ఇచ్చామని అక్కడికి వెళ్లి తెగ సానుభూతి చూపిస్తున్నాడని విమర్శించారు. మల్లన్న సాగర్ కోసం 14 గ్రామాలను బలవంతంగా ఖాళీ చేయించినప్పుడు హరీశ్‌రావుకి ఇవి గుర్తు రాలేదా? అని ప్రశ్నించారు. హరీశ్‌రావు చర్యల వల్ల మల్లన్న సాగర్ బాధితులు అనేక మంది చనిపోయారని ఆరోపించారు.

ప్రతి పక్షాల వలలో చిక్కోద్దు..

ఒకరు గ్రామం వదలలేక ఇంట్లోనే చితి పేర్చుకుని సజీవ దహనం చేసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడు పోలీస్‌లను పెట్టి బలవంతంగా గ్రామాల నుండి నిర్వాసితులను ఈడ్చి వేశారని అన్నారు. అందులో హరీశ్‌రావు పాపమే ఉంది.. ఆ పాపాల భైరవుడు ఇప్పుడు చిలుక పలుకులు పలుకుతున్నాడని ఫైర్ అయ్యారు. మూసీ నిర్వాసితుల పట్ల మాకు సానుభూతి ఉంది.. వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రతి పక్షాల వలలో చిక్కోద్దు.. ప్రభుత్వంతో చర్చించి న్యాయం జరిగేలా మేము కూడా చూస్తామని భరోసా కల్పించారు.

# రౌడీయిజం చేస్తే ఉపేక్షించేది లేదు బండి సంజయ్ మాస్ వార్నింగ్

**న్యూస్ డెస్క్, 22 ఫిబ్రవరి (కెరటం న్యూస్):** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రౌడీ రాజ్యం నడుస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఎమర్జెన్సీ రోజులు పునరావృతమవుతున్నాయని, ప్రశ్నించే వారిపై కాంగ్రెస్ నేతలు దాడులకు తెగబడటం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. ఆదివారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏఐఎంఐఎం, కాంగ్రెస్ పార్టీలు కలిసి అరాచకాలు సృష్టిస్తున్నాయని బండి సంజయ్ ఆరోపించారు. ఎంఐఎంను కాపాడటానికి కాంగ్రెస్ శతవిధాలా ప్రయత్నిస్తోందని ఫైర్ అయ్యారు. ఈ రెండు పార్టీలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం అమానుషమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కామారెడ్డిలో జరిగిన గొడవలకు కాంగ్రెస్సే అగ్నికి ఆజ్యం పోసిందని, బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి ఇంటిపై దాడి చేయడం హేయమైన చర్య అని బండి సంజయ్ విమర్శించారు.

పోలీసుల తీరుపై తీవ్ర విమర్శలు..: బాన్సువాడ లో జరిగిన సంఘటనలపై స్పందిస్తూ.. రాళ్ల దాడి స్పష్టంగా కనిపిస్తున్నా పోలీసులు చర్యలు తీసుకోకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఆత్మరక్షణ కోసం ప్రయత్నిస్తే, తిరిగి తమపైనే దాడి చేశారని చెప్పడం సిగ్గుచేటని కౌంటర్ ఇచ్చారు. బాన్సువాడలో 70 మంది బీజేపీ కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. అలాగే, బాన్సువాడ వెళ్లేందుకు ప్రయత్నించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని అరెస్ట్ చేయడం అన్యాయమని మండిపడ్డారు. బీజేపీ కార్యకర్తలు అరాచకాలను అడ్డుకోవడానికి సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో జరిగిన అరాచక ఘటనలను ప్రజలు గుర్తుంచుకోవాలని, రౌడీయిజం చేసే వారిని ఉపేక్షించే ప్రసక్తే లేదని బండి సంజయ్ వార్నింగ్ ఇచ్చారు.

# పార్టీలో నేనూ వ్యతిరేక ఎదుర్కొన్న..
## డీసీసీ శిక్షణ శిబిరంలో రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**న్యూస్ డెస్క్, 22 ఫిబ్రవరి (కెరటం న్యూస్):** కాంగ్రెస్ పార్టీలో అందరి పని తీరు మీద నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని, మెరిట్ ఉన్నవారికి పార్టీలో కచ్చితంగా న్యాయం జరుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. డీసీసీ పదవి ఎంతో విలువైనదని వచ్చిన అవకాశం దుర్వినయోగం చేసుకోవద్దని సూచించారు. ఆదివారం వికారాబాద్?లో జరుగుతున్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల శిక్షణా తరగతులలో మాట్లాడిన రేవంత్ రెడ్డి.. వారసత్వంగా అవకాశాలు ఎవరికీ రావని మనం చేసిన కష్టం, శ్రమ ఎప్పటికీ వృథాగా పోదన్నారు. శిక్షణను శిక్షగా భావించవద్దన్నారు. డీసీసీలుగా పార్టీ మమ్మల్నీ ఎన్నుకున్నది కాబట్టి ఈ జిల్లాపై మాదే ఆధిపత్యం మేమే అధిపతులం అని ఎవరైనా భావిస్తే అది మీరు చేసే మొదటి తప్పిదం అవుతుందన్నారు. డీసీసీ పోస్టు అనేది అధికారం కాదని ఇది కుటుంబ పెద్ద లాంటి బాధ్యత అన్నారు. పార్టీలోనే భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసే వారు ఉంటారన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీలో కొత్తేం కాదని మహాత్మాగాంధీ నాటి నుండి కొనసాగుతోందని దీన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అంతే తప్ప మనల్నీ వ్యతిరేకిస్తున్నారు కాబట్టి అలాంటి వారిన పార్టీ నుంచి బయటకు తరిమేయాలని చూస్తే మీరు పార్టీకి కీడు చేసినవారవుతారన్నారు.

నేను వ్యతిరేకత ఎదుర్కొన్న:

నేను పీసీసీ చీఫ్‌గా అయ్యేనాటికి పార్టీ పరిస్థితి క్లిష్టంగా ఉండేదని పార్టీలోనూ కొందరి నుంచి వ్యతిరేకత ఎదుర్కొన్నానని చెప్పారు. కానీ నేతలందరీ ఇళ్లకు వెళ్లి వారిని కలిశాను.మీకంటే వయసులో,అనుభవంలో చిన్నవాడినే కావచ్చు. కానీ పార్టీ నాకు ఒక అవకాశం ఇచ్చింది నాకు సహకరించాలని నా ఆలోచనలు వారికి చెప్పి అందరినీ ఒప్పించాను. అందరం సమిష్టిగా కృషి చేయడంతో పార్టీ ఓటింగ్ 2.5 శాతం నుంచి 40 శాతానికి చేరిందన్నారు. డీసీసీ అధ్యక్షులుగా బాగా పనిచేసిన వారికి ఎమ్మెల్యేలుగా టికెట్లు ఇచ్చామని ఎమ్మెల్యే టికెట్లు పొందని వారికి ఎమ్మెల్సీగా ఇచ్చామన్నారు. పార్టీ కోసం కృషి చేసిన మరో 60 మందికి కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇచ్చామన్నారు.

## ఏడాది పాటు దారుణం ఐదుగురు నిందితుల అరెస్ట్

**న్యూస్ డెస్క్, 22 ఫిబ్రవరి (కెరటం న్యూస్):** అక్షరాలు నేర్పించాల్సిన గురువులే రాక్షసులుగా మారారు. విద్య నేర్చుకోవడానికి వచ్చిన ఒక మైనర్ బాలికపై ఏకంగా ఏడాది కాలంగా సామూహిక అత్యాచారానికి పాల్పడిన ఘటన ఒడిశాలోని కేంద్రపారా జిల్లాలో సంచలనం సృష్టించింది. ఈ కేసులో ఒక ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు చెందిన నలుగురు టీచర్లు, ఒక ప్యూన్‌ను పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. ఏడో తరగతి చదువుతున్న బాధిత బాలిక గత నెలలో తన తల్లికి జరిగిన ఘోరాన్ని వివరించడంతో ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. ఏడాది కాలంగా నిందితులు తనపై పదేపదే అఘాయిత్యానికి పాల్పడుతున్నారని, ఎవరికైనా చెబితే చంపేస్తామని బెదిరించారని ఆమె వాపోయింది. దీంతో కుటుంబ సభ్యులు ఫిబ్రవరి 18న చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ని ఆశ్రయించారు.

సీడబ్ల్యూసీ ఫిర్యాదును సీరియస్ గా తీసుకున్న పోలీసులు, పోక్సో చట్టంతో పాటు భారతీయ న్యాయ సంహిత లోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కేంద్ర పారా ఎస్పీ సిద్ధార్థ్ కటారియా నేతృత్వంలో విచారణ చేపట్టిన పోలీసులు.. ఎఫ్ఐఆర్ లో పేరున్న ఐదుగురు నిందితులను అరెస్ట్ చేశారు. ఇది అత్యంత సున్నితమైన కేసు అని ఎస్పీ పేర్కొన్నారు. బాధిత బాలిక స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశామని, నిందితులను ఆదివారం కోర్టులో హాజరుపరుస్తామని తెలిపారు. మహిళలపై జరిగే నేరాలను దర్యాప్తు చేసే స్పెషల్ టీమ్ సభ్యులను హెడ్ క్వార్టర్స్ నుంచి పంపించి ఈ కేసును నిశితంగా పర్యవేక్షిస్తున్నామని వివరించారు. ఈ దారుణంలో మరో విస్తుపోయే నిజం బయటపడింది. నిందితులు చేస్తున్న ఘోరాన్ని అడ్డుకోవాల్సిన మరికొందరు ఉపాధ్యాయులు (ఒక మహిళా టీచర్‌తో సహా), ఈ విషయాన్ని బయటకు రాకుండా నిందితులకు సహకరించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. పాఠశాల యాజమాన్యానికి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని బాధితురాలి కుటుంబం ఆరోపిస్తోంది. అయితే, సీడబ్ల్యూసీకి ఫిర్యాదు చేసిన తర్వాతే తమకు విషయం తెలిసిందని స్కూల్ ప్రిన్సిపాల్ పేర్కొంటున్నారు. విద్యార్థులకు పాఠాలు నేర్పి.. వారి జీవితాన్ని తీర్చిదిద్దాల్సిన విద్యాసంస్థలోని టీచర్లే బాలికపై ఇంతటి దారుణానికి పాల్పడటంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు ఈ ఘటనపై లోతైన దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# కేసీఆర్ కంటే.. రేవంత్ రెడ్డే వెరీ డేంజరస్

**న్యూస్ డెస్క్, 22 ఫిబ్రవరి (కెరటం న్యూస్):** కామారెడ్డి జిల్లాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ స్పందించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. హౌజ్ అరెస్టులతో బీజేపీ నేతలను అణిచివేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో రేవంతుద్దీన్ అరాచక పాలన నడుస్తోందని విమర్శించారు. హిందువులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యేపై దాడి జరిగి రెండ్రోజులు అవుతున్నా.. ఇప్పటివరకు స్పీకర్ ఆరా తీయకపోవడం దారుణమన్నారు. కేవలం 15 శాతం ఓట్ల కోసం ఎంఐఎంకు కాంగ్రెస్ నేతలు మద్దతుగా నిలుస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ కంటే.. రేవంత్ రెడ్డి వెరీ డేంజరస్ సీఎం అని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు కూడా పేర్లు మార్చుకోవాలని హితవు పలికారు. శ్రీధర్ బాబు.. శ్రీధర్ బాబాగా, భట్టి విక్రమార్క భట్టి అక్రమ్‌గా మార్చుకోవాలని సూచించారు.

అక్కడే రాజీనామా చేస్తా..

అంతకుముందు కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. కామారెడ్డిలో శనివారం జరిగింది ట్రైలర్ మాత్రమేనని, అసలు సినిమా ముందుందన్నారు. తనను అడ్డుకోవడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు చూస్తున్నారని, రేపటి నుంచే గ్రామాల్లోకి వెళ్తా ఎలా అడ్డుకుంటారో చూస్తానన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇక్కడ పోటీ చేసి ఓడిపోయినప్పటికీ అభివృద్ధి విషయంలో ఆయనకు స్వాగతం పలుకుతానన్నారు. కాలేజీ భూముల విషయంలో తనపై చేసిన ఆరోపణలను నిరూపించడానికి కాంగ్రెస్ నాయకులు రావాలని, సోమవారం నేనే కలెక్టరేట్‌కు వస్తానన్నారు. అక్కడ కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్లు, ఆర్డీవో, తహసీల్దార్‌లు కూడా ఉంటారన్నారు. వారి సమక్షంలోనే ఆధారాలను తీసుకువచ్చి నిరూపిస్తే స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా చేస్తానన్నారు.

# సానుకూల దృక్పథాన్ని అలవర్చుకోండి - జీవితాన్ని ఆస్వాదించండి

## బాలల సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ భారత రాణి







**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** విద్యార్థి దశ నుంచి సానుకూల దృక్పథాన్ని అలవాటు చేసుకోవాలని తద్వారా అన్ని సానుకూలంగా మారతాయని మనం ఏం కోరుకుంటామో అదే మన భవిష్యత్తు అని బాలల సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి జి.భారతరాణి హితవు పలికారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఎన్ఎస్పి క్యాంపు నందుగల షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, బాలుర వసతి గృహ సముదాయం నందు ఒత్తిడి నిర్వహణ – సంతోషకరమైన బాల్యం అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బాలల సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి జి.భారతరాణి మాట్లాడుతూ ఎవరి జీవితము పూలపాన్పు కాదని, కష్టతరమైన లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ఆ దిశగా ప్రయత్నం చేస్తేనే విజయం యొక్క రుచిని ఆస్వాదిస్తారని అన్నారు. విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ, సత్ప్రవర్తన, సజ్జన సాంగత్యం, సానుకూల దృక్పథంతో ఆలోచించడం అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. చిన్న చిన్న విషయాలకి కృంగిపోవడము ఒత్తిడికి లోనవడము ఒంటరిని అనే భావనను వదిలివేయాలని, చదువుపై శ్రద్ధ ఆసక్తి , సాధన అనేది మన భవిష్యత్తు ను నిర్ణయిస్తాయని తెలిపారు. పదవ తరగతి పరీక్షలకు హాజరు కాబోయే విద్యార్థులు సబ్జెక్టు పై పట్టు సాధించాలని చిన్నచిన్న విభాగాలుగా అంశాలను విభజించి చిత్రాల రూపంలో గుర్తుంచుకొని ఎటువంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే చైల్డ్ లైన్ 1048 కి ఫోన్ చేసి సహాయం పొందాలని కోరారు. బాలలకు సహాయకారిగా ఉండడానికి నిరంతరం అందుబాటులో ఉంటామని తెలిపారు. ఎయిడ్ సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాద్ రావు మాట్లాడుతూ అపజయాలు ఎప్పుడూ మన భవిష్యత్తుకు కొలమానం కాదని, కృంగిపోకుండా మరోసారి ప్రయత్నం లోపం లేకుండా శ్రద్ధ పెడితే విజయం చేతికందుతుంది అని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులు ఎక్కువగా ఆందోళనకు గురవుతున్నారని ఇది చాలా సాధారణ విషయమని దానిని అధిగమించాలంటే మనల్ని మనం తెలుసుకోవడం ఏకైక మార్గమని తెలిపారు. భావోద్వేగాలను అణిచి వేయకుండా, నమ్మకమైన వ్యక్తులతో చర్చించడం ద్వారా లేదా మనసుకు నచ్చిన పని ఏదైనా ఆటలు ఆడడం, డ్రాయింగ్, బుక్ రీడింగ్, ధ్యానం, వంటివి అలవాటు చేసుకోవడం ద్వారా ఆందోళన తగ్గించుకోవచ్చని తెలిపారు. తమ సంస్థ ద్వారా నిరంతరం బాలలకు మానసిక ఒత్తిడి అధిగమించడానికి అవగాహన కార్యక్రమంలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె.శ్రీనివాస్, హాస్టల్ వెల్ఫేర్ ఫోరం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, వసతి గృహ సంక్షేమ అధికారులు టీ.స్టాలిన్, ఎన్.రమేష్, నాల్గవ తరగతి సిబ్బంది ఎస్ తిరుపతిరావు, రాములు, ఇందిర, మరియు కాంప్లెక్స్ వసతిగృహాల విద్యార్థులు పాల్గొన్నారు.

# మరోసారి మానవత్వం చాటుకున్న డా అన్నం



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** ఖమ్మం నగరంలోని రెండవ టౌన్ పోలీస్ పరిధిలోని సరిత క్లినిక్ సెంటర్లో 24 గంటల పంపు వద్ద సుమారు 60 సంవత్సరాల వృద్ధుడు పడి చనిపోయి ఉన్నాడు. ఇట్టి సమాచారాన్ని స్థానికులు 2 టౌన్ పోలీస్ వారికి సమాచారం ఇవ్వగా టూ టౌన్ పోలీస్ వారు వెంటనే స్పందించి మృతదేహం వద్దకు చేరుకొని మృతుడి వివరాలు విచారించగా మృతుడు ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన గజ్జల సదానందంగా సమాచారం సేకరించినారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందివ్వగా ఈలోగా పోలీసు వారు మృతదేహాన్ని మార్చురీకి తరలించుట కొరకు అన్నం ఫౌండేషన్ కి సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించిన అన్నం పౌండేషన్ మృతదేహం వద్దకు చేరుకొని పోలీసులు, డాక్టర్ రాజశేఖర్ గౌడ్ గారి సమక్షంలో మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి వైద్య పరీక్షలు చేయించగా అప్పటికే మృతి చెందినదని వైద్యులు ధ్రువీకరించినారు అమృతదేహంపై ఎలాంటి అనుమానం లేదు సహజ మరణంగా భావించిన కుటుంబ సభ్యులు లిఖితపూర్వకంగా పోలీసువారికి అంగీకార పత్రాన్ని రాసివుగా మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు టూ టౌన్ పోలీస్ వారు కుటుంబ సభ్యులకి మృతదేహాన్ని అప్పగించినారు మృతదేహాన్ని అన్నం పౌండేషన్ మృతుడి స్వస్థలమైన మద్దులపల్లికి చేర్చి అప్పగించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు డాక్టర్ రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



# మేలైన యాజమాన్య పద్ధతులతోనే అధిక దిగుబడులు






**వేంసూరు, కెరటం న్యూస్ ప్రతినిధి:** వేంసూరు మండలం యెర్రగుంటపాడు గ్రామంలో గడ్డం రామకృష్ణారెడ్డి తోటలో ఉద్యానశాఖ వారి ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త శ్రీనివాసరెడ్డి నీటి యాజమాన్యం గురించి మాట్లాడుతూ... నీరు సమతుల్యం గా ఇచ్చిన తోటలలో దిగుబడి పెరుగుతుంది అని తెలియజేశారు. అదేవిధంగా ఎరువుల వాడకం గురించి వివరించారు. ఎరువులు వేసేటప్పుడు ఒకేసారి కాకుండా ఎక్కువ విడతలలో వేసుకున్న యెడల వినియోగం పెరిగి మొక్క పెరుగుదల బావుంటుందని తెలియజేశారు. వేసవి లో మొక్క చుట్టూ చాఫ్ చేసిన ఆకులను మల్చింగ్ లాగా వేసుకుంటే కలుపు మొక్కలు నివారణ తో పాటుగా నీటి వినియోగం బావుంటుంది అని తెలిపారు. అంతరపంటలు గురించి మాట్లాడుతూ మొదటి మూడు సంవత్సరాలు అంతర పంట వేసుకునే క్రమం లో మొక్క కొమ్మలు నరికి పైన కట్టివేయటం మంచి పద్ధతి కాదు అని మొక్కకి కావాల్సినంత గాలి వెలుతురు తగలటం చాలా ముఖ్యం అని తెలిపారు. అంతే కాక పాత తోటలలో కోకో మరియు వక్క లాంటి మొక్కల పంపకం చేపట్టటం వల్ల ఆదాయం పెంచుకోవచ్చని ప్రస్తావించారు. వైరా ఉద్యాన శాఖ అధికారి మాట్లాడుతూ రైతులు ఫార్మ్ మెకనైజేషన్ ద్వారా వచ్చే సబ్సిడీ అవకాశాలు అందిపుచు కోవాలని, అలాగే పశువుల ఎరువులు ఆయిల్ పామ్ తోటలలో వేసుకున్నప్పుడు తగినంత నీరు ఇవ్వాలని సూచించారు.అంతే కాక ఫెర్టిగేషన్ పద్ధతిలో ఎరువులు ఇవ్వటం వల్ల దిగుబడి గణనీయంగా పెంచుకోవచ్చని సూచించారు. సత్తుపల్లి ఉద్యాన అధికారి మాట్లాడుతూ ఉద్యాన శాఖ పథకాలు వివరించారు. అలాగే వేంసూర్ వ్యయసాయ శాఖ అధికారి మాట్లాడుతూ రైతులు మట్టి పరీక్ష చేయించు కోవాలని మట్టి ఆరోగ్యం చాలా కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో సైంటిస్ట్ iv శ్రీనివాసరెడ్డి, వైరా ఉద్యాన శాఖ అధికారి వేణు, వెంసూరు వ్యవసాయ శాఖ అధికారి రామ్మోహన్, వెంసూర్ ఉద్యాన అధికారి శ్రావణి, విస్తరణ అధికారులు, ఆయిల్ ఫెడ్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుతో అధిక ఆదాయం







**సత్తుపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి:** సత్తుపల్లి మండలం నారాయణపురం గ్రామంలో ఉద్యానశాఖ వారి ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త అజ శ్రీనివాసరెడ్డి గారు నీటి యాజమాన్యం గురించి మాట్లాడుతూ నీరు సమతుల్యం గా ఇచ్చిన తోటలలో దిగుబడి పెరుగుతుంది అని తెలియజేశారు.అలాగే ఉద్యాన శాఖ తరుపున వచ్చే రాయితీలను వాడుకుంటూ తోటలలో ఫార్మ్ పాండ్ పెట్టడం వల్ల నీటి సద్వినియోగం జరుగుతుంది అని తెలిపారు.అలాగే ఎరువులు వేసేటప్పుడు ఒకేసారి కాకుండా ఎక్కువ విడతలలో వేసుకున్న యెడల వినియోగం పెరిగి మొక్క పెరుగుదల బావుంటుందని తెలియజేశారు.వేసవి లో మొక్క చుట్టూ చాఫ్ చేసిన ఆకులను మల్చింగ్ లాగా వేసుకుంటే కలుపు మొక్కలు నివారణ తో పాటుగా నీటి వినియోగం బావుంటుంది అని తెలిపారు.అంతరపంటలు గురించి మాట్లాడుతూ మొదటి మూడు సంవత్సరాలు అంతర పంట వేసుకునే క్రమం లో మొక్క కొమ్మలు నరికి పైన కట్టివేయటం మంచి పద్ధతి కాదు అని మొక్కకి కావాల్సినంత గాలి వెలుతురు తగలటం చాలా ముఖ్యం అని తెలిపారు.అంతే కాక పాత తోటలలో కోకో మరియు వక్క లాంటి మొక్కల పంపకం చేపట్టటం వల్ల ఆదాయం పెంచుకోవచ్చని ప్రస్తావించారు. వైరా ఉద్యాన శాఖ అధికారి మాట్లాడుతూ రైతులు ఫార్మ్ మెకనైజేషన్ ద్వారా వచ్చే సబ్సిడీ అవకాశాలు అందిపుచుకోవాలని ,అలాగే పశువుల ఎరువులు ఆయిల్ పామ్ తోటలలో వేసుకున్నప్పుడు తగినంత నీరు ఇవ్వాలని సూచించారు.అంతే కాక ఫెర్టిగేషన్ పద్ధతిలో ఎరువులు ఇవ్వటం వల్ల దిగుబడి గణనీయంగా పెంచుకోవచ్చని సూచించారు. సత్తుపల్లి ఉద్యాన అధికారి మాట్లాడుతూ ఉద్యాన శాఖ పథకాలు వివరించారు. అలాగే సత్తుపల్లి వ్యయసాయ శాఖ అధికారి మాట్లాడుతూ రైతులు మట్టి పరీక్ష చేయించుకోవాలని మట్టి ఆరోగ్యం చాలా కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో సైంటిస్ట్ అజ శ్రీనివాసరెడ్డి గారు, వైరా ఉద్యాన శాఖ అధికారి వేణు, సతుపల్లి వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, వెంసూర్ ఉద్యాన అధికారి శ్రావణి, విస్తరణ అధికారులు,ఆయిల్ ఫెడ్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ లో రజకులపై రెడ్ల అతి క్రూరదాడి

## రెండు నెలల పసికందు హంతకులపై మర్డర్ కేసు నమోదు చేయాలి




**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** బీసీ, ఎస్సీ , ఎస్టీ –జేఏసీ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ కుమ్మెర గ్రామంలో రజకులపై జరిగిన దాడిని మరియు రెండు నెలల పాపను హత్య చేసిన రెడ్లను కఠినంగా శిక్షించాలని జిల్లా కన్వీనర్ సంగమేశ్వర రావు అధ్యక్షతన కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పొడకంటి రాంబాబు మాట్లాడుతూ రెడ్ల రాజ్యంలో రెడ్లు అహంకార ధోరణితో ఎస్సీ ఎస్టీ బీసీలపై ఆదిపత్యాన్ని చలయించడమే కాకుండా హత్యలకు తెగబడ్డారు. నాగర్ కర్నూల్ లో పసిపాపను హత్య చేసి రెడ్లు వారి అహంకారాన్ని చాటుకున్నారు. పోలీస్ బలముతో రాజ్యం బలంతో చేస్తున్న ఈ అగాత్యాలను బహుజన సమాజం మేల్కొని ఎక్కడికి అక్కడ తిరుగుబాటు చేసి ఈ దుర్మార్గులను శిక్షించే దాకా పోరాటాన్ని కొనసాగించాలని అందుకు విశారదన్ మారాజు ఈ కార్యక్రమాన్ని బాధితులకు న్యాయం జరిగేంతవరకు రాష్ట్రవ్యాప్త ఉద్యమరూపాన్ని కొనసాగిస్తూ అందులో భాగంగా ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ ఆధిపత్య కులాల అహంకారం తగ్గేందుకు దళిత బహుజనులు ఐక్యమై మన రాజ్యం సాధించుకుంటేనే ఈ సమస్యలకు పరిష్కారం అని అన్నారు. చాకలి ఎస్సీ సాధన సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షులు దుంపటి నగేష్ మాట్లాడుతూ తక్షణమే పసిపాప హత్యకు బాధ్యులైన హంతకులను శిక్షించాలని లేనియెడల రాష్ట్ర వ్యాప్త ఆందోళన చేస్తామని అన్నారు. మోకు దెబ్బజిల్లా అధ్యక్షులు బండి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇకనైనా బీసీ సమాజం మేల్కొని అడుగడుగునా ఈ కులహంకార వాదులను అడ్డుకోవాలని అన్నారు. ముస్లిం లీగ్ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ బాజీ బాబా మాట్లాడుతూ తక్షణమే ఈ హత్యకు కారకులైన హంతకులను అరెస్టు చేయకపోతే దేశవ్యాప్త ఆందోళన చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లానాయకులు కొర్లపాటి రాఘవులు, ధవా ముత్యాలరావు, కటకం లక్ష్మి, పీటల స్వర్ణ కుమార్, బీఎస్పీ జిల్లా నాయకులు యాదవ్, తదిరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ తాతా మధు




**పాల్వంచ టౌన్, కెరటం న్యూస్:** పాల్వంచ పట్టణంలోని సుగుణ గార్డెన్స్‌లో జరిగిన వుకంటి గోపాల్ రావు కుమారుడి వివాహ రిసెప్షన్ వేడుక అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకకు ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, రేగా కాంతారావు నవ దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ముత్యాల వెంకటప్పారావు, మల్లెల రవిచంద్ర, రామకొండారెడ్డి, మేదరమెట్ల శ్రీనివాస్, జగదీష్, నూతనంగా ఎన్నికైన కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేటర్లు సింధు తపస్వి, గుణ, పలువురు స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మౌలానా అబుల్ కలాం ఆజాద్ కు ఘన నివాళులు



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, భారతదేశ మొదటి విద్యాశాఖా మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ 68 వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించనైనది. ముందుగా స్వర్గీయ మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మరియు శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ... ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,విప్లవ కుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మూడుముంతల గంగరాజు యాదవ్, జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ,కొణతాల రామకృష్ణ, నగర కాంగ్రెస్ నాయకులు జహీర్ భాయ్,కల్వకుంట్ల గోపాల్,కిలారి అనిల్ కుమార్, దొడ్డా ప్రవీణ్ కుమార్, ఏలూరి రవికుమార్ పాల్గొన్నారు.

# పీసీసీ అధ్యక్షుడితో కలిసి నూలు ఒడికిన డీసీసీ అధ్యక్షులు





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న సంఘటన్ శ్రీజన్ అభియాన్ తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణా తరగతుల రెండవరోజు సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ అద్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి పాల్గొని నూలు ఒడికి న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

కెరటం న్యూస్
సోమవారం 23 ఫిబ్రవరి 2026

# అటల్ జీ కు అక్షర నీరాజనం కార్యక్రమం విజయవంతం చేయండి


### బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** మార్చి 1 వ తేదీన ఖమ్మం లో ఎస్ ఆర్ గార్డెన్ యందు భారత మాజీ ప్రధాని, భారత రత్న అటల్ బిహారీ వాజ్ పాయ్ గారి శత జయంతి ఉత్సవాల్లో భాగంగా అటల్ జీ కు అక్షర నీరాజనం కార్యక్రమం ఉత్సవ కమిటీ అధ్యక్షులు శ్రీ దుద్దుకూరి కోటేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ మండడపు ప్రభాకర్ రెడ్డి మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా మాజీ ఉప రాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు గారు వస్తున్నారు. అదేవిధంగా వారితోపాటు విశిష్ట అతిథిలుగా రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు గారు, వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు గారు, రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు హాజరవుతున్నారు.అదేవిధంగా అతిధులుగా ఖమ్మం ఎంపీ శ్రీ రామసహాయం రఘురామ్ రెడ్డి గారు , రాజ్యసభ సభ్యులు శ్రీ వద్దిరాజు రవి చంద్ర గారు, జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు శ్రీ జాటోత్ హుస్సేన్ నాయక్ గారు, మాజీ రాజ్య సభ సభ్యులు శ్రీ గరికపాటి రామ్మోహన రావు గారు, బీజేపీ జాతీయ నాయకులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు, రాష్ట్ర కోశాధికారి శ్రీ దేవకీ వాసుదేవ రావు గారు, పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ నెల్లూరి కోటేశ్వరరావు గారు మరియు వారితోపాటు అతిథిలుగా ప్రముఖ కవి, రచయిత, ఉస్మానియా విశ్వవిద్యాలయం మాజీ ఆచార్యులు శ్రీ కసిరెడ్డి వెంకట్ రెడ్డి గారు, ఆంధ్ర భారత సామాజిక సాంస్కృతిక కళావిభాగం కన్వీనర్ అప్పల ప్రసాద్ గారు తదితరులు హాజరు అవుతున్నారు.

# కలకాలం కలిసి ఉండాలి

### నవ జంటకు మంత్రి పొంగులేటి - మాధురి దంపతుల ఆశీస్సులు



**పాల్వంచ :** సుగుణ గార్డెన్స్‌లో ఆదివారం జరిగిన వివాహ రిసెప్షన్ వేడుకకు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఆయన సతీమణి మాధురి పాల్గొని నవ దంపతులను ఆశీర్వదించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వూకంటి గోపాల్ రావు - వాణి శ్రీ దంపతుల కుమారుడు సుమంత్, ప్రతాపనేని బుచ్చిబాబు - తనూజ దంపతుల కుమార్తె రేష్మితలపై అక్షింతలు వేసి.. "నూరేళ్లు చల్లగా, కలకాలం కలిసి ఉండాలి" అని దీవించారు.

# మంత్రి పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలిసిన సత్తుపల్లి, కల్లూరు మున్సిపల్ ప్రజాప్రతినిధులు



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** నూతనంగా ఎన్నికైన సత్తుపల్లి, కల్లూరు మున్సిపాలిటీల చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు ఆదివారం ఖమ్మంలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి వారికి శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. ప్రజలు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి, పట్టణాల అభివృద్ధికి కట్టుబడి ఉండాలని ఈ సందర్భంగా మంత్రి వారికి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ తాతా మధు




**చంద్రుగొండ, కెరటం న్యూస్ ప్రతినిధి:** ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆదివారం చంద్రుగొండ మం" లో పర్యటించారు. ఈ సందర్భంగా మొదట మద్దుకూరు ఉప సర్పంచ్ శ్రావణ్ సోదరుడు కూతురు లిఅనూషలి వివాహం ఈ నెల 25వ తేదీన జరగనుండగా వారి నివాసానికి వెళ్ళి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం బిఆర్ఎస్ నాయకులు మేడా మోహనరావు కుమార్తె భూమిక - సాయి కిరణ్ ల వివాహం ఇటీవల జరుగగా చంద్రుగొండ లోని వారి నివాసానికి వెళ్ళి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ మండల పార్టీ అధ్యక్షులు దారా బాబు, నాయకులు వేముల హరీష్ , నల్లమోతు వెంకట నారాయణ ,టౌన్ పార్టీ అధ్యక్షులు సూరా వెంకటేశ్వర్లు, సత్తి నాగేశ్వరరావు, మద్దుకూరు సర్పంచ్ కృష్ణ వేణి, రేపల్లె వాడ సర్పంచ్ స్రవంతి, మద్దుకూరు ఉప సర్పంచ్ శ్రావణ్ కుమార్, మామిళ్లపల్లి లక్ష్మణరావు, జూపల్లి కిరణ్, నరకుల్ల వాసు, భూపతి రమేష్ , నాగరాజు , మందా అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# చర్చకు రమ్మంటే.. కారుతో డికొడతారా..?

### బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే అది కబ్జాకోరులకు, మాఫియా ముఠాలకు రెడ్ కార్పెట్ వేసినట్లేనని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కామారెడ్డి వేదికగా కాంగ్రెస్ గూండాలు సృష్టించిన బీభత్సాన్ని, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ భూదాహాన్ని ఆయన ఆధారాలతో సహా ఎండగట్టారు. బీజేపీ ఖమ్మం జిల్లా కార్యాలయంలో ఆదివారం జరిగిన ప్రెస్ మీట్‌లో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.

"కామారెడ్డిలో బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డికి వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక.. అడుగడుగునా ఆయనను అడ్డుకోవాలని చూస్తే రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పతనం ప్రారంభమైనట్లే" అని హెచ్చరించారు.

చర్చకు రమ్మంటే.. కారుతో గుద్దేస్తారా?:

కామారెడ్డిలోని 263 ఎకరాల ప్రభుత్వ డిగ్రీ కాలేజీ భూములు, సరస్వతీ శిశు మందిర్, అరోరా ఇంజనీరింగ్ కాలేజీ ఆస్తులపై కాంగ్రెస్ రాబందుల కన్ను పడిందని వారు ఆరోపించారు. "ఆ భూముల్లో అక్రమాలు జరుగుతున్నాయని బురదజల్లిన కాంగ్రెస్ నేతలకు మా బీజేపీ ఎమ్మెల్యే సింహంలా సవాల్ విసిరారు. 'అవినీతి నిరూపిస్తే స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా చేస్తా.. దమ్ముంటే శిశుమందిర్ వద్దకు డాక్యుమెంట్లతో చర్చకు రండి' అని రమణారెడ్డి పిలుపునిస్తే.. కాంగ్రెస్ నేతలకు వణుకు పుట్టింది. చర్చకు రాకుండా, మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి అనే కాంగ్రెస్ గుండాను పంపి.. నేరుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోకి కారుతో వేగంగా గుద్ది చంపే ప్రయత్నం చేశారు. అప్రమత్తమైన మా బీజేపీ కార్యకర్తలు ఆ కారును అడ్డుకుని, ఎమ్మెల్యే ప్రాణాలు కాపాడి కాంగ్రెస్ కుట్రలను తిప్పికొట్టారు. ఇది ప్రజాస్వామ్యమా? లేక గూండా రాజ్యమా?" అని కోటేశ్వరరావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు: తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోలీసులను వాడుకుంటోందని బీజేపీ మండిపడింది. రమణారెడ్డిని, అలాగే ఆయనకు అండగా వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావును హౌస్ అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించింది. "ఇది కేవలం ట్రైలర్ మాత్రమే.. అసలు సినిమా ముందుంది. మా ఎమ్మెల్యేను ముట్టుకుంటే రేపటి నుంచి గ్రామాల్లోకి కాంగ్రెస్ నేతలను ఎలా తిరగనిస్తామో చూస్తాం. మాకేం జరిగినా సీఎం రేవంత్ రెడ్డిదే బాధ్యత అని రమణారెడ్డి చేసిన శంఖారావానికి రాష్ట్ర బీజేపీ మొత్తం అండగా ఉంటుంది" అని స్పష్టం చేశారు.

దొంగ కట్టెలు, దొంగ సారా వ్యాపారమే ఆయన పునాది: అసలు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ రాజకీయ ప్రస్థానం ఎలా మొదలైందో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని వారు ఈ సందర్భంగా వివరించారు. "దొంగ కట్టెలు, దొంగ సారా అమ్ముకుంటూ బతికిన వ్యక్తి షబ్బీర్ అలీ. ఇప్పటికీ ఆయనపై ఫారెస్ట్ ఆఫీసులో కేసులు ఉన్నాయి. తనను పైకి తెచ్చిన బట్టు పోచయ్య లాంటి పెద్ద మనుషులను మోసం చేసిన చరిత్ర ఆయనది. మున్సిపల్ పర్మిషన్ లేకుండా 5 అంతస్తుల భవనం కట్టిన ఈ పెద్దమనిషి.. ఇప్పుడు నీతులు చెబుతున్నారా?" అని ఎద్దేవా చేశారు.

నయీం గ్యాంగ్‌తో కబ్జాలు.. మున్సిపల్ పదవుల అమ్మకాలు: "గతంలో కేఆర్ రాజారెడ్డి గారి 100 ఎకరాల భూమిని గ్యాంగ్‌స్టర్ నయీంను అడ్డుపెట్టుకుని లాక్కున్నారు. మురళీధర్ రెడ్డి, కాశారాం లాంటి అమాయకుల భూములను గుంజుకున్నారు. ఆర్డీవోలను బెదిరించి 1500 గజాల స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. నిన్నటి దాకా రైతుల ఉసురుపోసుకునేలా మాస్టర్ ప్లాన్ స్కామ్ చేశారు. చంద్రశేఖర్ రెడ్డి దగ్గర కోటి రూపాయలు, కైలాష్ శ్రీనివాస్ దగ్గర 18 లక్షలు.. ఇలా మున్సిపల్ చైర్మన్ పదవులను అంగట్లో అమ్ముకున్న దళారి షబ్బీర్ అలీకి.. నిజాయితీగా ప్రజా సేవ చేస్తున్న కాటిపల్లి వెంకటరమణారెడ్డిని విమర్శించే స్థాయి లేదు," అని వారు ఉద్ఘాటించారు.

ప్రజల ఆస్తులకు బీజేపీయే శ్రీరామరక్ష: కామారెడ్డి వేదికగా కాంగ్రెస్ అరాచకాలపై రేగిన ఈ మహా సంగ్రామం రేపు రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తుందని వారు హెచ్చరించారు. ప్రజా ఆస్తులను, ప్రభుత్వ భూములను కాపాడేందుకు ఒక వైపు ఎమ్మెల్యే రమణారెడ్డి, మరోవైపు భారతీయ జనతా పార్టీ అహర్నిశలు పోరాడుతుందని.. కాంగ్రెస్ కబ్జాకోరుల పతనం కామారెడ్డి గడ్డ మీదే ప్రారంభమైందని వారు సంచలన ప్రకటన చేశారు.ఈ సమావేశం లో రాష్ట్ర నాయకులు వక్కలంక సుబ్రమణ్యం, సన్నీ ఉదయ ప్రతాప్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వర్లు, నాయకులు అల్లిక అంజయ్య, రవి రాథోడ్, రవి గౌడ్, తాజ్మనోథ్ భద్రం, శాసనాల సాయి రామ్, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు -టీజీఈ హైట్స్ లో భాగస్వామ్యం కావాలి

### ఏలూరి శ్రీనివాసరావు






**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** ఖమ్మం పోలేపల్లి లోని టీజీఈ హైట్స్ లో ఉద్యోగులు సమావేశం టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ తరపున నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏలూరి శ్రీనివాసరావు టీజీవో రాష్ట్ర అధ్యక్షులు టిజిఈజేఏసీ సెక్రెటరీ జనరల్ హాజరయ్యారు. ఏలూరి శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ టీజీఈ హైట్స్ వర్క్ పురోగతిని సమీక్షించారు పనులు వేగవంతంగా పూర్తి అవుతున్నాయని మార్చి 15వ తారీకు వరకు నాలుగు టవర్స్ లోని సెల్లార్ లో పార్కింగ్ పనులు పూర్తి అవుతాయని మరియు నాలుగు టవర్స్ కి పెయింటింగ్ రిపేర్ వర్కులు పూర్తి అవుతున్నాయని ఇంటర్నల్ రోడ్స్ వర్క్ నడుస్తుందని , ఇప్పటివరకు ప్లాట్లు బుక్ చేసుకున్న వారికి బ్యాంకు లోన్ శాంక్షన్ చేయడానికి అవసరమైన డాక్యుమెంటేషన్ ప్రొసీజర్ ను కంప్లీట్ చేస్తున్నామని దీనికి సహకరించడానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి వచ్చిన బ్యాంక్ మేనేజర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఉద్యోగుల గేటెడ్ కమ్యూనిటీలో భాగస్వామ్యం కావాలని కోరారు. మార్చ్ 15వ తారీఖున జరిగే ఉద్యోగ సమ్మేళనాన్ని హౌస్ బిల్డింగ్ సొసైటీ సభ్యులు, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు సకల ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఈఓ గా పదోన్నతి పొందిన ఏలూరి శ్రీనివాసరావుని ఉద్యోగ సంఘ నాయకులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీజీవో అధ్యక్ష కార్యదర్శులు కొంగర వెంకటేశ్వరరావు మోదుగు వేలాద్రి, టీఎన్జీవో అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్లూరు శ్రీకాంత్, టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్, టీజీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపల్లి శేష ప్రసాద్, మహిళా అధ్యక్షురాలు ఉషశ్రీ, టీఎన్జీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జెడ్ ఎస్ జైపాల్, టీజీవో మాజీ జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ, ఎస్బిఐ కవరాజు నగర్ బ్రాంచ్ మేనేజర్ కట్టుకూరి వెంకటేశ్వర్లు, ఎన్ ఎస్ టి బ్రాంచ్ మేనేజర్ వెంకటేశ్వర్లు, డిగ్రీ కళాశాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం గోపి, మాధవరావు, యుటిఎఫ్ అధ్యక్షులు రంజాన్, హాస్టల్ వెల్ఫేర్ జిల్లా అధ్యక్షులు రుక్మారావు, నెల్లూరు నాగేశ్వరరావు, విజయ, టీఎన్జీవో జిల్లా నాయకులు కోణార్, మార్కెటింగ్ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు, టీజీవో కార్యవర్గ సభ్యులు పుష్పరాజ్, సతీష్ వేణు మనోహర్ రావు, టీజీవో కొత్తగూడెం జిల్లా బాధ్యులు మహేష్, దస్రు, రవి కిరణ్, గుంటుపల్లి వేణుగోపాల్ రావు, దేవేందర్, మెడికల్ అండ్ హెల్త్ ఫోరం అధ్యక్షులు సైదులు, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు మధుసూదన్ రావు, మరియు హౌస్ బిల్డింగ్ సొసైటీ సభ్యులు గెజిటెడ్ అధికారులు ఉద్యోగ సంఘ నాయకులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వార్డుల్లో తిరగండి.. సమస్యలు తీర్చండి

**వారంలో ఐదు రోజులు..**

**రోజుకు రెండు గంటలు ప్రజల్లో ఉండాల్సిందే**

**ఏదులాపురాన్ని రాష్ట్రంలోనే 'రోల్ మోడల్'గా తీర్చిదిద్దుతాం**

**కౌన్సిలర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి దిశానిర్దేశం**

**మున్సిపల్ చైర్‌పర్సన్‌గా అనిత బాధ్యతలు స్వీకరణ**



**ఏదులాపురం టౌన్, కెరటం న్యూస్:**"ఎన్నికల వరకే రాజకీయం.. గెలిచిన తర్వాత ఏ పార్టీ వారైనా ప్రజా ప్రభుత్వం తరపున పేదవాడికి సేవ చేయాల్సిందే. పదవి అనేది అధికారం కాదు, బాధ్యత అని గుర్తించాలి" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం పెద్దతండాలోని మున్సిపల్ కార్యాలయంలో ఏదులాపురం నూతన మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత బాధ్యతల స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఫీల్డ్ లో ఉంటేనే వ్యవస్థ బాగుపడుతుంది: ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి పొంగులేటి నూతన ప్రజాప్రతినిధులకు తనదైన శైలిలో దిశానిర్దేశం చేశారు. ప్రజలు నమ్మి ఓటేశారని, కేవలం కుర్చీలకే పరిమితం కాకుండా నిత్యం క్షేత్రస్థాయిలో ఉండాలని ఆదేశించారు. "ప్రతి కౌన్సిలర్ వారంలో ఐదు రోజులు, ఉదయం పూట రెండు గంటలు తప్పనిసరిగా వార్డుల్లో పర్యటించాలి. ప్రతి పనికి నిధులు అవసరం లేదు, మీరు బాధ్యతగా తిరిగితేనే అధికారులు, సిబ్బంది పనితీరు మెరుగుపడుతుంది" అని ఆదేశాలు జారీ చేశారు. ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతానని, తాగునీటి సమస్యలు, మురికినీరు నిలవకుండా చూడటం, నాలాల కబ్జాలను అడ్డుకోవడంపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 15 రోజుల్లో మళ్లీ సమీక్ష నిర్వహిస్తానని, అప్పటికి ప్రతి వార్డు సమస్యపై కౌన్సిలర్లకు పూర్తి అవగాహన ఉండాలని సూచించారు.



ఇందిరమ్మ ఇంటి వేడుకలో ఆత్మీయత: అనంతరం సత్యనారాయణపురంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుడి గృహ ప్రవేశ వేడుకకు మంత్రి హాజరయ్యారు. నూతన గృహంలోకి అడుగుపెట్టిన కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపి, ఆత్మీయంగా పట్టు వస్త్రాలను కానుకగా అందించారు. పేదల సంక్షేమమే ఈ ప్రభుత్వ ధ్యేయమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ , కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.